తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం 28 డిసెంబర్ 2025
పేజీలు : 8
Follow :



## పోలీసు కమిషనరేట్‌లో తగ్గిన నేరాలు..

విలేకరుల సమావేశంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

వార్త లోపలి పేజీలో

## నాణ్యత విషయంలో రాజీ పడేది లేదు

○ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ○ పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు



**పెద్దపల్లి,డిసెంబర్ 27(జనంసాక్షి) :**
ఓదెల మండలం కొలనూరు గ్రామంలో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు రూ.95 లక్షల రూపాయలతో నూతన తారు రోడ్డు నిర్మాణానికి మరియు కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి మరియు మీర్జంపేట గ్రామాల్లో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు నూతన బిటి రోడ్డు నిర్మాణ కోసం 2 కోట్ల 55 లక్షల రూపాయలతో మరియు ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రోడ్ల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రైతులు పంటల మార్పిడి పై శ్రద్ధచూపాలన్నారు. అలాగే రసాయనక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు. దీనివల్ల పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటలను వేసేందుకు శ్రద్ధ చూపాలన్నారు. ఈ పంట వల్ల సుదీర్ఘకాలం లాభాలు వస్తాయన్నారు. వచ్చే జూన్ మాసంలో రైతులకు పంటలపై సూచనలు సలహాలు ఇచ్చేందుకు పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ శాస్త్రజ్ఞులతో సదస్సు నిర్వహించనున్నట్టు చెప్పారు. రైతులకు మేలు చేయడమే ఒక రైతు బిడ్డగా తన ధ్యేయమని ఆయన తెలిపారు.ప్రజా పాలనలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని టేలెంట్ ప్రాంతం నుండి కాలువ నీరు ప్రాంత రైతులకు ఇబ్బంది లేకుండా అందిస్తున్నామని రైతులు పండించిన పంట అనంతరం

మిగతా 6లో

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు

### కస్తూర్బా బాలికల పాఠశాలకు అన్ని వసతులు కల్పిస్తా!



వార్త లోపలి పేజీలో

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



## కామర్స్, ఫైనాన్స్ గ్రాడ్యుయేట్లకు శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఉచిత ఉపాధి శిక్షణ



**కరీంనగర్, 27 డిసెంబర్ (జనంసాక్షి)** తెలంగాణలోని శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ? కార్పొరేట్ రంగంలో ప్రారంభ స్థాయి అవకాశాలను కోరుకునే కామర్స్ మరియు ఫైనాన్స్ గ్రాడ్యుయేట్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత ఉపాధి –ఆధారిత శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రకటించాయి. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 30 డిసెంబర్ 2025. ఈ బ్యాచ్ జనవరి 2026 మొదటి వారం నుండి ప్రారంభమవుతుంది. శిక్షణ హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో నిర్వహించబడుతుంది. ఆసక్తి, నిబద్ధత కలిగిన అభ్యర్థులు 9052372023 కి కాల్ చేసి దరఖాస్తు చేసుకోవచ్చు. గతంలో 100 మందికి పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించిన డేటా ఇంజినీరింగ్ కార్యక్రమాల విజయంతో, ఈ సంస్థ ఇప్పుడు నిరుద్యోగులైన కామర్స్ మరియు ఫైనాన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ల కోసం ఈ కొత్త చొరవ ద్వారా తన సేవలను విస్తరిస్తోంది. ఈ కార్యక్రమం కార్పొరేట్ రంగం లేదా సీఏ సంస్థలలో కెరీర్‌ను ప్రారంభించాలనుకునే ఎంబీఏ (ఫైనాన్స్), ఎం.కామ్ గ్రాడ్యుయేట్ల కోసం ఉద్దేశించినది. ప్రస్తుతం సీఏ లేదా సీఎంఏ వంటి వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న అభ్యర్థులు ఈ బ్యాచ్‌కు అర్హులు కారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఈ శిక్షణ పాఠ్యాంశాలను చాలా జాగ్రత్తగా రూపొందించారు. ఇందులో కార్పొరేట్ అకౌంటింగ్ ప్రాథమికాంశాలు, బిజినెస్ కమ్యూనికేషన్ స్కిల్స్, కార్పొరేట్ నైతిక విలువలు, పని ప్రదేశంలో ఉండాల్సిన సంసిద్ధత, మరియు ఇంటర్వ్యూలను ఎదుర్కొనే విధానం వంటి అంశాలు ఉంటాయి. ఐటీ/ఐటీఈఎస్ కంపెనీలు, కార్పొరేట్ సేవా రంగాలు మరియు సీఏ సంస్థలలో ప్రారంభ స్థాయి ఉద్యోగాలకు అభ్యర్థులను సిద్ధం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. యువత సాధికారత, సేవా ఆధారిత విద్య పట్ల సంస్థకు ఉన్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తూ, ఈ కోర్సును పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన సింగిరెడ్డిపల్లె సర్పంచ్ దంపతులు

**మంథని, (జనంసాక్షి) :**
ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగిరెడ్డి పల్లె (జల్లారం) సర్పంచ్ జూల యమున శ్రీనివాస్ దంపతులు శనివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి శ్రీధర్ బాబు తోనే అభివృద్ధి సాధ్యమని.. అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సర్పంచ్ దంపతులు తెలియజేశారు. సింగిరెడ్డిపల్లె గ్రామ అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని నూతన సర్పంచ్ దంపతులకు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా తెలియజేశారు.

# అడ్వకేట్ డైరీతో ఎన్నో ప్రయోజనాలు

## బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి




**మెట్ పల్లి, డిసెంబర్ 27(జనం సాక్షి)**అడ్వకేట్ డైరీతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కంతి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన న్యాయవాదుల డైరీల్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన చట్టాలు, కోర్టు ఫీజు వివరాలే కాకుండా అన్ని బార్ అసోసియేషన్ ల న్యాయవాదుల వివరాలు ఉన్న డైరీలు న్యాయవాదులందరికి ప్రయోజనకారంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, న్యాయవాదులు కొండా ప్రవీణ్ కుమార్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, ఏలేటి రామ్ రెడ్డి, బర్ల లక్ష్మణ్, సోమ భూమేశ్వర్, వద్దేపల్లి శ్రీనివాసన్, దయాకర్ వర్మ, ఓగులపు శేఖర్, కట్టా నర్సాగౌడ్, ఒజ్జెల శ్రీనివాస్, రాంపల్లి జగన్, మన్నె గంగాధర్, గురిజెలా గోపి, ఆకుల మానస, అలాల శంకర్, చైతన్య, యుగంధర్, విష్ణువర్ధన్, ద్యావని సత్యనారాయణ, చింతకుంట శంకర్, సందీప్, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

# మానవసేవే మాధవసేవ

## లయన్స్ క్లబ్ గవర్నర్ కోదండరామ్



**మంథని, (జనంసాక్షి) :** మానవసేవే మాధవసేవ.. అని లయన్స్ క్లబ్ గవర్నర్ కోదండరామ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ లైన్స్ క్లబ్ స్పెషల్ బోర్డు మీటింగ్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గవర్నర్ కోదండరామ్ హాజరై కమాన్ పూర్ లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను అభినందించారు. అనంతరం లయన్స్ క్లబ్ గవర్నర్ దంపతులను లైన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు సభ్యులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోఆర్డినేటర్ రామస్వామి, జివిల్టి కోఆర్డినేటర్ ఎన్. రమేష్, జి. లక్ష్మణ్ లైన్స్ క్లబ్ సభ్యులు బోనాల వెంకటస్వామి, మచ్చ గిరి రాము, లయన్ జబ్బర్ ఖాన్, లయన్ చొడవరపు లింగమూర్తి, అగిచెట్టు చంద్రమౌళి,లయన్ మాటేటి కుమార్, లయన్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న పారుపల్లి నూతన సర్పంచ్



**ముత్తారం డిసెంబర్ 27(జనం సాక్షి)**ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన మాటను పారుపల్లి గ్రామ నూతన సర్పంచ్ చొప్పరి సంపత్ నిలబెట్టుకున్నారు. ప్రమాణ మన స్వీకారం చేసిన ఐదు రోజులకే శాలాగుండ్ల గ్రామంలోని తాగునీటి సమస్యను తీర్చారు. పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి సర్పంచ్ ఎన్నికల్లో గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం శనివారం మానేరు వాగు నుంచి శాలాగుండ్ల గ్రామం వరకు తన పైపులైన్ మరమ్మత్తులు చేపట్టి తాగునీటి సరఫరా చేయించారు.గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలోకి త్రాగునీరు రాకపోవడంతో పారుపల్లి గ్రామానికి వెళ్లి తాగునీరు తీసుకుపోవడం జరుగుతుందని.మానేరు వరద రావడంతో పైపులైన్ దెబ్బతిని తాగునీటి సమస్య ఏర్పడింది అని ఎన్నికల సర్పంచ్ అభ్యర్థి సంపత్ కి చెప్పడంతో సమస్య పరిష్కారం చేపిస్తానని హామీ ఇచ్చాడు.ఇచ్చిన మాట ప్రకారం ప్రమాణ స్వీకారం చేసిన ఐదు రోజులకే తాగునీరు సమస్య పరిష్కరించడంతో గ్రామస్తులు తోపాటు తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాజుపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో సహకరిస్తా

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్స హన్మాండ్లు



**గంభీరావుపేట డిసెంబర్ 27 (జనం సాక్షి ):**రాజుపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నా వంతుగా సహకారం అందిస్తానని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్స హన్మాండ్లు అన్నారు, శనివారం రోజున నూతనంగా ఎన్నిక కాబ డ్డ రాజుపేట గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సర్పంచు శిరీష నరేష్, ఉపసర్పంచ్ బండి రాజశేఖర్, వార్డు సభ్యులు గొల్ల నవనీత నరేష్, పెద్ది లక్ష్మణ్, ముడికే దేవవ్వ, దిడ్డి సింధుజ నవీన్, ముడికే సురేష్, ముడికే ప్రసాద్, అల్లే రాజహంస సత్యం లను శాలువాలతో పర్స హన్మాండ్లు ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పర్స హన్మాండ్లు మాట్లాడుతూ రాజుపేట గ్రామంతో తనకు విడదీయలేని బంధం ఉన్నదని ఈ గ్రామ ప్రజల సపోర్టు ఎప్పుడు మర్చిపోలేదని పర్స హన్మాండ్లు అన్నారు, గెలిచిన పాలకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి మంచి చెడు చూసు కుంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అట్టడుగు ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పాలకవర్గానికి పర్స హన్మాండ్లు సూచించారు, గంభీరావుపేట మండలంలోని అత్యంత యువ గ్రామపంచాయతీ పాలకవర్గం గా రాజుపేటకు ప్రత్యేక దక్కుతుందన్నారు, ఈ నూతన పాలకవర్గం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి నిధులు, ప్రత్యేక నిధులు మంజూర ఆయనకు చొరవ చూపుతానని ఈ సందర్భంగా పర్స హన్మాండ్లు హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో నాయకులు దిడ్డి కిష్టయ్య అల్లే రాజయ్య గటి కే శ్రీనివాస్ బండి రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలను సందర్శించిన నూతన సర్పంచ్



**ముత్తారం డిసెంబర్ 27(జనంసాక్షి)**ముత్తారం మండలం సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గ్రామ సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదానందం శనివారం సందర్శించి పాఠశా లలో సమస్యల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసు కున్నారు.పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే త్వరలో పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అందించే ప్రతి ఒక్కటి అందించేలా చూడలని ఉపాధ్యాయులకు సూచించారు. అదే విదంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యత తో కూడిన భోజనన్ని అందించాల్ని అన్నారు.దింతో పాటు గ్రామంలో ఉన్న ప్రజలకు ప్రతి రోజు అందుబాటులో ఉండి గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిపాక నగేష్, ఉపాధ్యాయులతో పాటు వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన

## మల్లన్నపల్లి సర్పంచ్: కలకొండ సరోజన మధుకర్ రెడ్డి



**వీణవంక డిసెంబర్ 27( జనం సాక్షి)** వీణవంక స్థానిక ఎన్నికల తరవాత కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు అందుకున్నాయి,వీణవంక మండలంలోని మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన-మధుకర్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే కవంపల్లిస త్యానా రాయణ, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ ఒడ తల ప్రణవ్ బాబు సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని,హుజురాబాద్ నియోజ వర్గంలోప్రణవ్ బాబు నాయకత్వాన్ని బలపరుస్తున్నామని, గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రణవ్ బాబు ను కోరారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల నాయకులు ఎండి సాహెబ్ హుస్సేన్,గంగాడి తిరుపతిరెడ్డి, పంజాల సతీష్,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# రుద్రంగి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**రుద్రంగి డిసెంబర్ 26 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గంను శనివారం రోజున ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎలిగేటి సూర్యకిరణ్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షు డిగా ఎలిగేటి ప్రదీప్ ప్రధాన కార్యదర్శిగా ఆకుల గంగాధర్ ,కోశాధికారిగా పోగుల మోహన్, సలహాదారుడిగా తుమ్మనపల్లి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎలిగేటి సూర్య కిరణ్ మాట్లాడుతూ... పాత్రికేయుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నూతన మండలంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణంతో పాటు పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలల కోసం కృషి చేస్తామన్నారు.అనంతరం మండల ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్‌సభ్యులు నంద్యాడపు అంజయ్య,బింగిశెట్టి వెంకటేష్, కుర్మచలం సత్యనారా యణ,సుడిగేపు పరుశురాం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందనున్న జి.ఎంకు ఆత్మీయ సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 27 (జనం సాక్షి)** : సింగరేణి ఆర్జీ- 3 ఏరియా ఓసీ పీ-1 ఉపరితల గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆత్మీయ సన్మానం చేసి వీడ్కోలు పలికారు. శని వారం కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావులను ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫొంటింగ్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, అన్ని విభాగాల ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ ఓసీపీ-1 ఉపరితల గని సింగరేణిలోనే మొట్ట మొదటి ఉపరితల గని అని, ఉద్యోగులందరూ మంచి క్రమ శిక్షణ, మంచి నైపుణ్యం కలిగిన వారని, అందరు కలిసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని, సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలను సాధిం చడానికి కృషి చేయాలన్నారు. నాకు సహకరించిన అధికారు లకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు దుగ్యాల తిరుపతి రావు, గద్దం తిరుపతియాదవ్, అధికారుల సంఘం ప్రతి నిధి బి. మోహన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఉదయ్ భాస్కర్, ఇంచార్జ్ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఓట్లు ..మొదలైన నాట్లు



## సాగు పనుల్లో రైతులు కూలీలు

కోనరావుపేట(జనంసాక్షి):గ్రామాల్లో ఓట్ల హడావుడి ముగిసి పోయింది. ఇక పల్లెల్లో వరి నాట్లు మొదలెయ్యాయి ఎన్నికల సమయం లో గ్రామాల్లో వ్యవసాయ పనులు వదిలి ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వ హించారు. వారం పది రోజుల పాటు అన్ని పనులను పక్కన బెట్టి పంచాయతీ పోరులో పాల్గొన్నారు. గెలుస్తమని గొప్పలు చెప్పిన వారు ఓటమి పాలైయ్యారు. ఓటమి తప్పదనుకున్న వారు అనూహ్యంగా గెలుపొందారు. ఒకటి రెండు రోజులు గెలుపు ఓటముల పై గ్రామాల్లో ఆశక్తిగా చర్చలు జరిగాయితతంగం ఇక మండలం లో రైతులు వ్యవసాయ కూలీలు వరి సాగు ప నుల్లో తలమునకలౌతున్నారు.నిన్న మొన్నటి దాకా పంచాయతీ పోరులో వున్న గ్రామీణ ప్రాంత ప్రజలు పొద్దు పొడిచే వరకు పొలం బాట పడుతున్నారు. రోజంతా వ్యవసాయ పనుల్లో నిమగ్నమ వుతున్నారుగత నెల రోజులుగా రైతులు కూలీలకు క్షణం లేకుండా అయింది. నవంబ రు రెండవ వారం నుంచి వరిపంటల పనులు ప్రారంభమ య్యాయి. పంటల మార్పిడి పూర్తి కాక ముందే పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది ఎన్నికల హడావుడి ముగిసిన వెంటనే దుక్కులు దున్ని నాట్లు వేయడం మొదలుపెట్టారు త్వర గా వరి నాట్లను పూర్తి చేసేందుకు రై తులు పరుగులు తీస్తున్నారు కూలీల కొరతను అధిగమించేందుకు రైతాంగం అత్యధికంగా ఎద జల్లె పద్ధతి లేక డ్రమ్ సీడర్ పద్ధతుల ద్వారా వరి విత్తనాలు చల్లుతున్నారు. గత కొంత కాలంగా నాటు వేసే కూలీల కొరతతో రైతులుసతమతమౌతున్నారు. ఎద?ల్లే పద్ధతి అనుకూలించని మాగాణి భూముల్లో రైతులు కూలీల చేత వరి నాట్లు వేయిస్తున్నారు. మండ లంలోని 28రెవెన్యూ గ్రామాల పరిధిలోవానాకాలం లో 18 వేల 200 ఎకరాల్లో వరి పంటలు సాగైయ్యాయి. ఇంచుమించుగా వేసం గిలో కూడా అదే స్థాయిలో వరి సాగైయ్యే అవకాశాలున్నాయి. ఇప్ప టికే యాభై శాతం వరకు వరినాట్లు పూర్తయినట్లు రైతులు పేర్కొంటున్నారు. మరో వారం పది రోజుల్లో ఎదజల్లే పద్ధతితో వేసంగి సాగు పూర్తయ్యే అవకాశముంది. కొన్నిచోట్ల జనవరి10 వర శు కూడా వరి నాట్లు వేసే అవకా శం వుంది. ఈ ఏడాది వానాకాలం లో కురిసిన మంచి వర్షాలకు చెరువులు కుంటలు పూర్తి స్థాయిలో నిండాయి. భూగర్భ జలాలుపెరిగాయి. కృష్ణ వరి వాహక ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవటంతో ప్రాజెక్టులు నిండాయి. దీంతో రైతులకు వేసంగిలో కూడా సాగు నీరుకు ఇబ్బంది లేకుండా కొన్ని రోజుల్లో వరి నాట్లుచివరి దశకు చేరుకున్నాయి

# 26వ డివిజన్‌కు రూ.4 కోట్లు కేటాయించాలి

### ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు తాజా మాజీ కార్పొరేటర్ సతీష్



రామగుండం, జనంసాక్షి : రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌కు 20వ (కొత్త 26వ) డివిజన్ అభివృద్ధికి 4 కోట్ల రూపాయలు కేటాయించాలని వినతి పత్రం అందించిన తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్. రామగుండం పట్టణం అభివృద్ధికి మీరు 20కోట్ల రూపాయలు కేటాయించినందుకు గౌరవ ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు పట్టణ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలని ఈ సందర్భంలో రామగుండం 20వ (కొత్తగా 26వ)డివిజన్ ఎక్కువ స్లమ్ ఏరియా కనుక డివిజన్ అభివృద్ధికి 4 కోట్ల రూపాయలు కేటాయించవలసిందిగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌ను విన్నవించడం జరిగిందని డివిజన్‌లోని నూర్‌నగర్‌లో వాడలు, శివాజీ నగర్ వెల్డింగ్ షాప్ గల్లీ, రహమత్‌నగర్,తబితా ఆశ్రమం పరిసర ప్రాంత రోడ్,భరత్‌నగర్‌లోని మరి కొన్ని వీధులు,ఎస్‌టీ కాలనీలోని వాడలతో పాటు అక్బర్‌నగర్‌లోని పలు వీధులలో రోడ్లు, మరి కొన్ని డ్రైనేజీలు నిర్మించాలని,రైల్వేస్టేషన్ ప్రధాన కాలువ అటు అక్బర్‌నగర్ వరకు ఇటు ఎంపీడీఓ ఆఫీస్ వరకు పూర్తి నిర్మాణం చేయాలని, షాపింగ్ కాంప్లెక్స్, వాటర్ సంప్ నిర్మాణం 80% పూర్తియింది, మిగతా పనులు పూర్తి చేసి వెంటనే వాటిని ప్రారంభించాలని కోరుతున్నామని,డివిజన్ మొత్తం లో 84 కరెంట్ పోల్స్ అవసరం వుండగా కేవలం 25 పోల్స్ ఏర్పాటు చేయడమైంది,ఆ పోల్స్‌కి వైర్ గుంజి కట్టారు కానీ పవర్ సప్లై ఇవ్వలేదు.. కరెంట్ సప్లై వెంటనే ఇప్పించలని,రైల్వే ఓవర్ బ్రిడ్జి పై కరెంట్ పోల్స్ కి డెకొరేషన్ లైట్స్ ఏర్పాటు చేయించగలరని, రైల్వేస్టేషన్ వెళ్లే రోడ్ డివైడర్స్ పై గల పోల్స్ కి కూడా డెకొరేషన్ లైట్స్ ఏర్పాటు చేయించగలరని, డివిజన్ లొ మంచినీటి శాశ్వత పరిష్కారం కోసం మరో పెద్ద వాటర్ ట్యాంక్ నిర్మించాలని వినతిపత్రం లో కోరడమైనదని",అందుకు గౌరవ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు సానుకూలంగా స్పందించి రామగుండం అభివృద్ధి తన ధ్యేయం అని తప్పకుండ నిధులు కేటాయిస్తానని, అభివృద్ధి పనులన్ని పూర్తి చేయిస్తానని, హామీ ఇచ్చారని" తెలిపారు.

# తాళంవెయ్యని హరిపురం గ్రామ సచివాలయం

## కార్యాలయం ను గాలికి వదిలేసిన కార్యదర్శి



ముత్తారం డిసెంబర్ 27(జనంసాక్షి)గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికైనా హరిపురం గ్రామ సచివాలయానికి సిబ్బంది తాళం వెయ్యడం మర్చిపోయారు శనివారం రోజున రోజు వారిలాగే ప్రజల సమస్యలకు పరిష్కారం కొరకు గ్రామ పంచాయతీ కార్యాలయం తెరిసిన అధికారి సాయంత్రం 6 గంటలు దాటిన కూడా కార్యాలయానికి తాళం మర్చిపోయారు గ్రామపంచాయతీ కార్యాలయంలో ముఖ్యమైన పంచాయతీ రికార్డులు బిల్లుల రసీదులు ఉన్న పంచాయతీ కార్యదర్శి సిబ్బంది నిర్లక్ష్యంతో వాటి భద్రతకు భంగం వాటిల్లే అవకాశం ఉంది పంచాయతీ కార్యదర్శి సిబ్బంది గ్రామపంచాయతీ భద్రతను గాలికి వదిలేసి వారికి విధుల పట్ల ఉన్న నిబద్ధతను చాటుకుంటున్నారు గ్రామపంచాయతీ కార్యాలయం తాళం వేయడమే మర్చిపోయిన పంచాయతీ సిబ్బంది స్పందిస్తారో వారి పనితీరుకు నిదర్శమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి నిర్లక్ష్యం పనులు చేస్తున్న పంచాయతీ కార్యదర్శి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ



కథలాపూర్, డిసెంబర్ 27 (జనం సాక్షి) కథలాపూర్ మండ లంలోని పెగ్గెర్ల గ్రామంలో శనివారం రోజున పశు వైద్య పశు సంవర్ధక శాఖఆ ధ్వర్యంలో లో ఈ రోజు గొర్రె లకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల కార్యక్ర మాన్ని పెగ్గెర్ల గ్రామ సర్పంచ్ కుంటాల లక్ష్మి నరేష్, ఉప సర్పంచ్ పాల్వాపు లక్ష్మి గంగారాం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా హాజరైన పెగ్గెర్ల గ్రామనూతన పాలక వర్గానికి, ప్రజా ప్రతినిధులకుమన పశు వైద్యశాల యాదవ సంఘంతరపున చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డా. దివ్యశ్రీ మరియు జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ రాజ్ కుమార్, రసూల్ పాల్గొన్నారు

# మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం



గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో శని వారం జీవీటీసీ ద్వారా మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహి ంచారు. సింగరేణి ఆర్‌జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగులు, నూతనంగా ఉద్యోగంలో చేరిన బదిలీ వర్కర్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు 95 మందికి రెడ్ క్రాస్ సొసైటీ, మంచిర్యాల స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ వారి సహకారంతో మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం చేపట్టారు.ఈ కార్యక్రమంలో రక్తదానం ఉపయోగాలు..ప్రాధాన్యత గురించి పూర్తిగా వివరించారు.ప్రభుత్వ హాస్పిటల్‌లో తలసేమియా వ్యాధి,ఇతర వ్యాధిగస్థులకు ఈ రక్తం ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం చంద్రశేఖర్, ఏరియా ఆసుపత్రి ఏసీఎంఓ డాక్టర్ అంబిక, డాక్టర్ విష్ణుమూర్తి, వీటీసీ మేనేజర్ పి.మాధవరెడ్డి, ఏటీఓ ఎం.వేణుగోపాల్, హెచ్ఓపిఎం సదాశివరెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ స్టాఫ్, వీటీసీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన బోధన్ సబ్ కలెక్టర్



బోధన్, డిసెంబర్ 27 ( జనంసాక్షి ) : బోధన్ మండలంలోని సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన బేస్‌లైన్ మరియు మిడ్‌లైన్ పరీక్షలలో వచ్చిన మార్కుల వివరాలను పరిశీలించి, విద్యార్థుల అభ్యాస స్థాయిని రికార్డుల ఆధారంగా విశ్లేషించారు. సబ్ కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులను తెలుగు మరియు ఆంగ్లంలో చదివించి వారి చదవడం, అర్థం చేసుకునే సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులు చూపిన ప్రతిభ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇందుకు కారణమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ నాణ్యమైన బోధన అందిస్తున్నారని, ఇదే విధంగా నిరంతరం కృషి చేస్తే విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారని ప్రశంసించారు. అలాగే పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాలు, రికార్డుల నిర్వహణ విధానం పట్ల కూడా సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. తదుపరి మండల ప్రాథమిక పాఠశాల మినార్‌పల్లిని సందర్శించిన సబ్ కలెక్టర్ మహాతో రెండవ మరియు మూడో తరగతి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. చిన్నతరగతుల నుంచే అన్ని సామర్థ్యాలు సాధించేలా బోధన కొనసాగించాలని, ప్రతి విద్యార్థి చదవడం?వ్రాయడం?అర్థం చేసుకోవడంలో నైపుణ్యం సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మహాతో వెంట బోధన్ విద్యాధికారి నాగయ్య, ఉపాధ్యాయినీ ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అయ్యప్ప పడిపూజ



మల్లాపూర్, డిసెంబర్27(జనం సాక్షి) మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం మల్లాపూర్ వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం రోజు అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వినోద్ గురుస్వామి చేతుల మీదుగా నిర్వహించగా పాల్గొన్నవారు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమ అశ్విన్ కుమార్ గుప్తా, కార్యదర్శి చింత శశిధర్ గుప్తా, కోశాధికారి నూనె శ్రీనివాస్ గుప్తావీరితోపాటు అన్ని గ్రామాల మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక శివాజీనగర్‌లోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో వస్త్ర వ్యాపారులు..బుక్క దుకాణాలు, ఫ్లవర్ మర్చంట్ దారులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అందించిన అభివృద్ధి, సహకారం, అలాగే ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చిన విధానాన్ని ప్రశంసించారు.వ్యాపారస్తులు మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఎవరికీ ఎలాంటి అన్యాయం చేయలేదని స్పష్టం చేశారు.పట్టణ అభివృద్ధిలో భాగంగా శివాజీనగర్ ప్రాంతంలో రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి కోసం షాపులు తొలగించాల్సి వచ్చినప్పటికీ జీవనాధారాన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాకు పూర్తి న్యాయం చేశారని తెలిపారు.షాపులు తొలగించిన వెంటనే వ్యాపారస్తులు ఇబ్బందులు పడకుండా, షాపింగ్ కాంప్లెక్స్‌లో ప్రత్యామ్నాయంగా షాపులు కేటాయించి మమ్మల్ని ఆదుకున్నారని,ఇది ఆయన ప్రజాప్రతినిధిగా చూపిన బాధ్యతాయుతమైన నాయకత్వానికి నిదర్శనమని వారు అన్నారు.అభివృద్ధి జరుగుతున్నా ప్రజల ఉపాధి దెబ్బతినకూడదన్న దృఢసంకల్పంతో ఎమ్మెల్యే పనిచేస్తున్నారని కొనియాడారు.అలాగే గోదావరిఖని పట్టణంలోని ప్రతి ఒక్క వ్యాపారస్తుడికి అండగా నిలుస్తూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ముందుంటారని వ్యాపారస్తులు స్పష్టంగా పేర్కొన్నారు. వ్యాపార వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకునే ప్రతి మంచి నిర్ణయంలో ఎమ్మెల్యే పాత్ర కీలకమని తెలిపారు.ఈ సందర్భంగా శివాజీనగర్ బట్టల వ్యాపారస్తులు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధిని కొనసాగించాలని ఆకాంక్షించారు.విలేకరుల సమావేశంలో శివాజీనగర్ బట్టల వ్యాపార సంఘం అధ్యక్షులు నమని సదయ్య, వంగ దేవేందర్, పి.అంజయ్య, బూర్ల సతీష్, గోలి చింతల ఫ్లవర్ మర్చంట్ అసోసియేషన్ మెంబర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ ని సన్మానించిన నాయకులు



**ముస్తాబాద్ డిసెంబర్ 27 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన గన్నవాని పల్లె సర్పంచ్ రేసు రఘు ఉపసర్పంచ్ కోదాటి రాజు, వార్డు మెంబర్ చందు నాయక్ లను శుక్రవారం రోజున శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కట్ట బాపురావు, ఈసరి కృష్ణ, రేసు మల్లేశం, లకావత్ శ్రీనివాస్,తలారి నరసింహులు,గన్నె శ్రీకాంత్, వంగ దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్

### విస్తృత స్థాయి సమావేశం

**ఎడపల్లి, డిసెంబర్ 27 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం ఏఆర్పి క్యాంపు గ్రామంలో శనివారం బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్ హాజరై మాట్లాడుతూ, యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ నాయకుడి బాధ్యతన్నారు. యూత్ కాంగ్రెస్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేద్దామని అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకుడిగా ఎదగడానికి మంచి వేదిక అని దానిని సద్వినియోగం చేసుకోవాలి అని హితవు పలికారు. అనంతరం సర్పంచులుగా ఎన్నికైన కార్తీక్ యాదవ్, రాజు గౌడ్ లను సన్మానించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్, మండల అధ్యక్షులు రంజిత్ ఔదారీలు ...ఈ కార్యక్రమంలో జైతాపూర్ సర్పంచ్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్,సంజయ్ బోధన్ నియోజకవర్గ ఉప అధ్యక్షులు నవీన్, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ అబ్బోల్ల శ్రీకాంత్, ఎడపల్లి, రెంజల్, నవీపేట్ మండలాల అధ్యక్షులు రంజిత్ ఔదారీ, గైని కిరణ్, ప్రవీణ్, బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గోనేవార్ లక్ష్మణ్,కుమార్,శివ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు కమిషనరేట్‌లో తగ్గిన నేరాలు

**విలేకరుల సమావేశంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..**



**గోదావరిఖని, జనంసాక్షి :** 2005 సంవత్సరంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో లాభం కోసం హత్యలు, దోపిడీలు,ఇళ్లలో దొంగతనాలు, హత్యకు సమానమైన నేరాలు ఈ సంవత్సరంలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో లాభం కోసం హత్యలు, దోపిడీలు, (కల్పబుల్ హెరీమి ైడ్), అల్లర్లు, అత్యాచారాలు,వంటి ప్రధాన నేరాలు 2024 సంవత్సరంతో పోలిస్తే గణనీయంగా మోసాలు, హత్యాయత్నాలు తగ్గుముఖం పట్టాయని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.పోలీసు కమిషనరేట్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సమర్థవంతమైన ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థ, శాఖల కేసులు, సాధారణ దొంగతనాలు వంటి కొన్ని నేరాలో స్వల్ప పెరుగుదల నమోదైనప్పటికీ, నిరంతర మధ్య మెరుగైన సమన్వయం ఫలితమని సీపీ పేర్కొన్నారు.అపహరణలు, తీవ్రమైన గాయాలపర్యవేక్షణ, సిసి కెమరాల ఏర్పాటు పోలీసుల పెట్రోలింగ్, ఆకస్మిక వాహనాల తనిఖీలు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు, విజబుల్ పెంపొందించడం, ప్రజలతో సమన్వయం, అవగహన కార్యక్రమాల ద్వారా నేరాల గుర్తింపు, విచారణ, స్పందన మరింత బలోపేతం అయ్యాయన్నారు.దీని వల్ల ప్రజా భద్రత, పోలీసులపై తగ్గించడంలో, దొంగిలించిన ఆస్తులను తిరిగి పొందడంలో మంచి పురోగతి సాధించారు. గత ఏడాదితోలపై ప్రజల విశ్వాసం మరింత పెరిగిందని పోలీస్ కమీషనర్ తెలిపారు.ఆస్తి పోలిస్తే ప్రజలకు జరిగిన ఆస్తి నష్టం స్పష్టంగా తగ్గింది,అలాగే రికవరీల శాతం పెరిగింది.ఇళ్లలో దొంగతనాలు, ఆస్తి సంబంధిత నేరాల్లో నిందితులను త్వరగా గుర్తించడం, వారిపై నిరంతరం వారి కదలికలు, జైలు నుండి విడుదల కావడంతో వారిపై నిఘా ఉంచడం ఫాలోఅప్ చేయడం వల్ల ప్రజలకు నష్టం తగ్గిందన్నారు.దీని వల్ల పోలీసుల పనితీరుపై ప్రజల్లో నమ్మకం మరింత పెరిగింది.ఇది పోలీసుల సమర్థమైన దర్యాప్తు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, పటిష్టమైన నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ వల్ల సాధ్యమైందని తెలిపారు.నూతన సంవత్సరంలో శాంతి భద్రతలు భంగం కలగకుండా, ప్రజలు నిర్భయంగా జీవించే వాతావరణాన్ని కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ముఖ్యంగా రాత్రి వేళల్లో పెట్రోలింగ్ను మరింత పెంచి, నీర నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ, షీ-టీమ్స్, హెల్ప్ డెస్క్‌ను మరింత బలోపేతం చేసి, మహిళలు, యువతులు ఎలాంటి భయం లేకుండా బయటకు వెళ్లే పరిస్థితిని కల్పిస్తామని తెలిపారు. మహిళలపై వేధింపులు, అసభ్య ప్రవర్తనకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల విలువైన ప్రాణాలు కోల్పోకుండా ప్రజలు స్వచ్ఛందంగా నియమాలను పాటించాలని కోరారు.అదేవిధంగా సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆన్లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, డిజిటల్ అరాచకాలను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తతే ప్రధాన రక్షణ అని తెలిపారు.గంజాయి, మత్తు పదార్థాల రహిత రామగుండం పోలీస్ కమీషనరేట్ నిర్మాణమే తమ సంకల్పమని స్పష్టం చేస్తూ, డ్రగ్స్, మత్తు పదార్థాల సరఫరా, వినియోగంపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తామని చెప్పారు. యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలపై ప్రజల సహకారంతో పూర్తిగా అరికడతామని తెలిపారు.ప్రజలు పోలీస్ శాఖతో కలిసి పనిచేసినప్పుడే శాంతియుత, సురక్షిత సమాజం సాధ్యమవుతుందని,ఏ చిన్న సమాచారం అయినా సమావేశంలో పెద్దపల్లి, మంచిర్యాల డీసీపీలు రాంరెడ్డి, గోదావరిఖని ఏసీపీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని ఆర్ఓ ప్లాంట్లు

**మంచినీటికి తల్లడిల్లుతున్న కార్మిక కుటుంబాలు**

**సీఐటీయూ ఆర్‌జీ-1 కార్యదర్శి మెండె శ్రీనివాస్**



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆర్‌జీ-వన్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ఓ ప్లాంట్లు సందర్శించారు .గాంధీనగర్,తిలక్‌నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఆర్ఓ ప్లాంట్లు పనిచేయడం లేదని, స్వచ్ఛమైన తాగునీరు లేక ఇబ్బంది అవుతుందని సింగరేణి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదన్నారు.లక్షల ఖర్చు చేసి నిర్మించిన ఆర్వో ప్లాంట్లో వేళల్లో ఖర్చవుతున్న మెయింటెనెన్స్ చేయలేక బంద్ అయిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల ఆందోళన సిఐటియు పోరాటంతో నిర్మాణమైన ఆర్ఓ ప్లాంట్లు సరైన మెయింటెనెన్స్ చేయక ఆరు నెలల నుంచి బంద్ అయిపోయిన పరిస్థితి ఉందని కార్మిక కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నందున శనివారం గాంధీనగర్, తిలక్‌నగర్, ఆర్ఓ ప్లాంట్లను సందర్శించడం జరిగిందన్నారు, రామగుండం అభివృద్ధి పేరుతో కోట్లాది రూపాయలు స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు ఖర్చు చేస్తున్న యజమాన్యం కార్మిక కుటుంబ సభ్యులకు త్రాగునీరు అందించలేని దుస్థితిలో ఉండడం దురదృష్టకరమని కార్మికులు చెమటోడ్చి సంపాదించిన సొమ్ముతో అభివృద్ధి చేస్తున్నామని చెప్తున్న ప్రజా ప్రతినిధులు ఆరో ప్లాంట్లు రిపేరు చేయించి కార్మికులకు త్రాగునీరు అందించలేరని ప్రశ్నించారు. కార్మికుల సంక్షేమ ప్రధానమని చెప్తున్న సింగరేణి అధికారులు తక్షణమే ఆర్ఓ ప్లాంట్లు రిపేర్ చేయించి కార్మిక కుటుంబ సభ్యులకు త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

20 కోట్లతో నిర్మాణం అవుతున్న గ్రావిటీ ఫిల్టర్ బెడ్ నిధులు లేక పనులు నత్తనడక నడుస్తున్నాయని తక్షణమే నిధులు విడుదల చేసి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించాలని,లేనిపక్షంలో త్రాగునీటి సమస్యపై మరో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ అధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి,ఉపాధ్యక్షులు ఎస్కే గౌస్, సిహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, జె.సత్యనారాయణరావు కాలనీవాసులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ 2025 వార్షిక నేర సమీక్ష

○నేరాల నియంత్రణలో కరీంనగర్ పోలీసుల రికార్డు పురోగతి మొత్తం నేరాల్లో 16.84 శాతం తగ్గుదల

○మహిళలపై నేరాలు 5.18 శాతం తగ్గింపు.. ○ సైబర్ నేరగాళ్ల నుండి రూ.1.10 కోట్ల రికవరీ..

○ప్రశాంతంగా ఎన్నికలు, పండుగల నిర్వహణ.. ○వివరాలను వెల్లడించిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం..



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 27(జనంసాక్షి):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 సంవత్సరానికి గాను నేరాల నియంత్రణలో అద్భుతమైన ఫలితాలు సాధించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వార్షిక నివేదికను విడుదల చేశారు.

**నేరాల గణాంకాలు - పురోగతి**

గత ఏడాదితో (2024) పోలిస్తే ఈ ఏడాది మొత్తం నేరాల సంఖ్యలో 16.84 శాతం గణనీయమైన తగ్గుదల నమోదైందని సీపీ వెల్లడించారు. ముఖ్యంగా - ఘోర నేరాలు 9.09 శాతం తగ్గాయని మహిళలపై నేరాలు 5.18 శాతం తగ్గుముఖం పట్టాయని, ఆస్తి నేరాల రికవరీలో 24 శాతం వృద్ధి సాధించి, రూ. 2.04 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**సైబర్ భద్రత , సాంకేతికత**

సైబర్ నేరాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని సీపీ పేర్కొన్నారు. ఈ ఏడాది 2,437 ఫిర్యాదులు అందగా, అందులో 280 కేసులు నమోదు చేసి, బాధితులకు రూ.1.10 కోట్లను తిరిగి ఇప్పించినట్లు చెప్పారు. అలాగే, సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న 500కు పైగా మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసి బాధితులకు అందజేశామని వివరించారు.

**మహిళా భద్రత, సామాజిక బాధ్యత**

మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా సీ టీమ్స్, భరోసా కేంద్రాలు చురుగ్గా పనిచేశాయని సీపీ తెలిపారు. మానవ అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా 9 మంది బాధితులను సురక్షితంగా రక్షించినట్లు వెల్లడించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం 29 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, అక్రమ ఇసుక రవాణాపై 170 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

**శాంతిభద్రతల నిర్వహణ**

2025లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ , గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించామని సీపీ పేర్కొన్నారు. శ్రీరామనవమి నుండి క్రిస్మస్ వరకు అన్ని పండుగలను మతసామరస్యంతో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా పూర్తి చేయడంలో ప్రజల సహకారం మరువలేనిదని ఆయన కొనియాడారు.

**ట్రాఫిక్ , ప్రజా స్నేహిత పోలీసింగ్**

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై 3.83 లక్షల ఈ-చలాన్లు, లేజర్ గన్ ద్వారా 17,491 కేసులు నమోదు చేశామని, దీనివల్ల రోడ్డు ప్రమాదాల్లో స్వల్ప తగ్గుదల కనిపించిందని తెలిపారు. ప్రజా స్నేహిత పోలీసింగ్, ఆధునిక సాంకేతికత వినియోగంతో కరీంనగర్‌ను మరింత సురక్షిత నగరంగా తీర్చిదిద్దుతామని సీపీ గౌస్ ఆలం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ లతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి చెరువులో రూ 20 లక్షలతో గుర్రపు డెక్క తొలగింపు



**ఎడపల్లి, డిసెంబర్ 27 ( జనంసాక్షి ) :**


ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి చెరువులో శనివారం గుర్రపు డెక్కను 20 లక్షలతో గుర్రపు డెక్కను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ కుషాల్, కాంట్రాక్టర్ చిరంజీవి, బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ పురమల హనుమంతు, ఉప సర్పంచ్ నందాకి శేఖర్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులు మంగలపాటి లింగం, ఉపాధ్యక్షులు నందాకి సాయిలు, కార్యదర్శి బోర్గం శంకర్, గంగపుత్ర సంఘ సభ్యులు గ్రామస్తులు ఉన్నారు. బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారులు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమంను ప్రారంభించినట్లు స్పష్టం చేశారు.

## పీహెచ్సీ ఆకస్మిక తనిఖీ




**శంకరపట్నం డిసెంబర్ 27 (జనంసాక్షి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ డిఎంహెచ్వో, కుష్టు వ్యాధి నియంత్రణ విభాగం జిల్లా అధికారి సుధా రాజేంద్రప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలోని సౌకర్యాలు, ప్రజలకు అంధుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం గ్రామంలో కుష్టు వ్యాధి నివారణకై అవగాహన కలిగించేలా ఇల్లు ఇల్లు తిరుగుతూ ప్రజలకు అవగాహన చేపట్టారు. శరీరంపై తెల్లని స్పర్శ లేనటువంటి మచ్చల వంటివి ఏర్పడిన అనుమానిత వ్యక్తుల వద్దకు ప్రత్యేకంగా వెళ్లి ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. సమాజానికి భయపడి వైద్య పరీక్షలు నిర్వహించుకోకపోతే ఆ వ్యాధి ఎక్కువై చేయలేని స్థితికి చేరుకుంటుందని సూచించారు. అందుకే వ్యాధిని మొదటి దశలోనే గుర్తిస్తే నిర్మూలించే అవకాశం ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ గొట్టే శ్రావణ్, భాస్కర్ అనిల్ పాల్గొన్నారు



## బిల్లులు ఇప్పించాలని ప్రధానోపాధ్యాయులు జెడ్.పి.పి.ఎస్. యం.పి.పి.ఎస్ వినతిపత్రం

మల్లాపూర్ డిసెంబర్7( జనంసాక్షి )

మండలంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మన ఊరు-మనబడి పాఠశాలో తరగతి గదులు మరమ్మత్తులు మరియు కొత్త గదుల నిర్మాణం చేసిన వాటికి నాకు బిల్లు ఇప్పించ లంటూ కాంట్రాక్టర్ రంగురామ గౌడ్ వినతిపత్రం అందజేశారు.నేను గత 3 సంIIరాల క్రితం పాఠశాల తరగతి గదులు మరమ్మత్తులు, కొత్తగా గదుల నిర్మాణము చేసిన వాటికి బిల్లు రాక మేము చాలా బాధులు పడుచున్నాను. అప్పులు తెచ్చిన వాటికి వడ్డీలు కట్టలేక అవస్థలు పడుతున్నాను. మీ పాఠశాల పైఅధికారులకు నాకు రావలసిన బిల్లుల గురించి విన్నవించి, బిల్లు మంజూరు అయ్యేలా చేయగలరని, బిల్లులు మంజూరు 10-01-2026 తేదీ లోపు ప్రభుత్వ పరంగా ఇవ్వని యెడల మేము నిర్మించిన తరగతి గదులు ఒ మరమ్మత్తులు చేసిన పాఠశాలలకు 20-01-2026 నాటి నుంచి తాళాలు వేసి మా నిరసన తెలుపుతారని అన్నారు.కావున మా యందు దయతలచి మాకు రావలసిన బిల్లులు తక్షణమే మంజూరు చేయుటకు మీరు తగు చర్యలు తీసుకొని మమ్ములను ఆదుకోగలరని మనవి. దీన్ని ప్రతులు విద్యాధికారి జిల్లా జగిత్యాల, మరియు ముఖ్యమంత్రివర్యులు మరియు విద్యాశాఖామాత్యులు తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు వారికి బిల్లులు మంజూరు చేయాలని ఇవ్వశ్రీజేనితి జరిగింది.



## పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిపి రామ్ రెడ్డి

**పెద్దపల్లి,డిసెంబర్ 27(జనంసాక్షి) :**

పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను డిసిపి రామ్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా డిసిపి రాంరెడ్డి మాట్లాడుతూ. పోలీస్ స్టేషన్లోని పలు ఫైళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగిందని

పెద్దపల్లి జిల్లా ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలని శాంతిభద్రతలకు విగతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీజే సౌండ్ పెట్టి ఇతరులను ఇబ్బందులు పెడితే ఉపేక్షించేది లేదని రోడ్ల మీదకు వచ్చి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కే ప్రవీణ్ కుమార్ ,ఎస్సై జె లక్ష్మణరావు రూరల్ ఎస్సై మల్లేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుర్మ పల్లె నూతన గ్రామ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు

**పెద్దపల్లి,డిసెంబర్ 27(జనంసాక్షి):**

పెద్దపల్లి మండలం కర్మపల్లె గ్రామానికి చెందిన నూతన గ్రామ సర్పంచ్ గొర్రె లక్ష్మీ రాయలింగు యాదవ్ , ఉప సర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు ని మరియాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు పాలకవర్గానికి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సుందరగిరిలో ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ జంగా శిరీష్ రెడ్డి..

### గ్రామంలో ఏడు రోజులపాటు పలు కార్యక్రమాలు చేయనున్న విద్యార్థులు..




**చిగురుమామిడి డిసెంబర్27 (జనంసాక్షి):** నేషనల్ సర్వీస్ స్కీమ్ విద్యార్థులను సమాజ సేవ ద్వారా వారి వ్యక్తిత్వాన్ని,సామాజిక బాధ్యతను అభివృద్ధి చేసుకోవడానికి ప్రోత్సహిస్తుందని సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన శీతకాల ప్రత్యేక శిబిరాన్ని సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ వారిచే సుందరగిరిలో 7రోజులపాటు శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ జంగా శిరీష రమణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములై ఉండాలని,సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.పచ్చదనం పరిశుభ్రత,ఆరోగ్యంపైన అవగాహన, మూఢనమ్మకాలు, సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడటం వంటి కార్యక్రమాల ద్వారా సమాజ శ్రేయసుకు తోడ్పడాలని హితువు పలికారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ఎన్ఎస్ఎస్ ఇందిరాగాంధీ జాతీయ అవార్డు గ్రహీత సుంకోజి మనోహరాచారి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం యొక్క లక్ష్యాలను,దానిలో పాల్గొనడం వలన విద్యార్థులకు వచ్చే ప్రయోజనాలను వివరించారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ను ఉత్తేజ పరచుటకై వారు ఆలపించిన గానం అందరిని ఆకట్టుకున్నది.కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామ అభివృద్ధిలో విద్యార్థులు జాతీయ సేవా పథకం ద్వారా భాగస్వాములు కావాలని కోరారు.మండల విద్యాధికారి పావని మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని,సేవ వలన మనో వికాసం తో పాటు వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని తెలిపారు.గ్రామ వైద్యాధికారిణి నిహారిక స్త్రీలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల గురించి వివరిస్తూ ఆ సమస్యల పట్ల వాలంటీర్లు గ్రామీణ స్త్రీలలో అవగాహన కల్పించాలని తెలిపారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి ఇందిర నైనా దేవి ఏడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల పట్టికను వివరించారు.వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని గ్రామ ఉపసర్పంచ్ రాజు తెలిపారు.అనంతరం వాలంటీర్లతో గ్రామ అభివృద్ధికి సమాజ శ్రేయస్సుకు పాటుపడుతామని డాక్టర్ బాలరాజు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు,అధ్యాపక బృందం,వాలంటీర్లు పాల్గొన్నారు.

## జీవో 252 వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల ఆందోళన

### ❑ అదనపు కలెక్టర్ కు వినతి ❑ సర్కారు తీరుకు వ్యతిరేకంగా నినాదాలు



పెద్దపల్లి,డిసెంబర్ 27(జనంసాక్షి) : జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252 ను వెంటనే సవరించాలని పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యూజే ఎచ్ 143 జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలని పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. అనంతరం ఆడిషినల్ కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే హెచ్-143 టెంజూ జిల్లా అధ్యక్షుడు కొట్టె సధానందం, టియుడబ్ల్యూజే హెచ్-143 ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంకరి ప్రకాష్, నాయకులు ఎర్రోజు వేణు లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 23వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని జర్నలిస్ట్ లు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేదని.. ఇప్పుడు అది రద్దు చేసి, స్టేట్, జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులివ్వాలని నిర్వహించడం దారుణమన్నారు. గతంలో జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని, ఇప్పుడీ కోటాను రద్దుచేసి, ఫ్రీలాన్స్ కోటాలో.. అదీ కార్టూనిస్టులకే పరిమితం చేశారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు. కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు ఇచ్చేవారని, ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని, కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్ పై' అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు. ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఎచ్ 143 టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దసాని సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేష్, జిల్లా నాయకులు తిర్రీ తిరుపతి గౌడ్, కీర్తి రమేష్, దొమ్మటి రాజేష్, ఎద్ది తివారి, అర్కుటి మల్లేష్ యాదవ్, చిలపు కిషన్, కొయ్యడ తిరుపతి, తూర్పాటి శ్రీనివాస్, దుర్గం లక్ష్మణ్, తిర్రి సుధాకర్ గౌడ్, మార్పాక అంజి, డీఎల్ఎన్ చారీ, ఉమేష్, షకీల్ లతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పేరును ప్రపంచస్థాయిలో

## నిలిపిన ఘనత కొండూరిదే...!

○ పార్టీలకు అతీతంగా సంఘాలను నడిపించిండ్లు

○ కొండూరి వీడ్కోలు సభలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** 20 ఏండ్లు డీసీసీబి చైర్మన్‌గా సేవలు అందించి కరీంనగర్ పేరును ప్రపంచ స్థాయిలో తీసుకెళ్లిన ఘనత కొండూరి రవీందర్‌రావుకే దక్కిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో జరిగిన కొండూరీ రవీందర్‌రావు వీడ్కోలు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీసీసీబి చైర్మన్‌గా పని చేసిన రవీందర్‌రావు పార్టీలకు అతీతంగా సంఘాలను ముందుకు తీసుకెళ్లారని, ఆయన మొదటి చైర్మన్‌గా అయినప్పటి నుంచి వీడ్కోలు వరకు తాను రాజకీయాల్లోనే ఉన్నానని, ఆయనతో కలిసి పని చేసే అవకాశం రావడం ఆనందమన్నారు. సొసైటీలను బలోపేతం చేయడంతో రవీందర్‌రావు కృషి మరువలేనిదని, రాబోయే రోజుల్లో సైతం సంఘాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం గొప్పగా పనిచేయాలని ఆయన కోరారు.

## మల్లాపూర్ టీఎస్‌యుటీఎఫ్ మండల అధ్యక్షులు బబ్బూరి రాజేందర్..



**మల్లాపూర్, డిసెంబర్27(జనంసాక్షి)** మండలంలోని మొగిలి పేట్ స్కూల్లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య టీ ఎస్ యు టీ ఎఫ్ మండల అధ్యక్షులు బబ్బూరి రాజేందర్ ఎస్ జి టీ, ఎంపీపీస్ మొగిలిపేట,మండల ప్రధాన కార్యదర్శి గా ఉత్కం నిరంజన్ గౌడ్ ఎంపీపీస్. మల్లాపూర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా: జే. సుదాకర్ పీ ఎస్ హెచ్ఎమ్ ఎంపీపీ ఎస్ దామరాజ్‌పల్లి, అరుణ ఎస్ ఏ ఇంగ్లీష్ జెడ్ పి హెచ్ ఎస్ చిట్టాపూర్ .మహిళా ఉపాధ్యక్షురాలు: ఏ. కృష్ణ వేణి ఎస్ జి టీ, ఎంపీపీస్ మొగిలిపేట కోశాదికారి: ఎస్. గణేష్ ఎస్ జి టీ, ఎంపీపీస్ గోసయిపల్లె కార్యదర్శులు: రాజా మల్లేష్ ఎస్ జి టి గొర్రెపల్లి , శంకర్ ఎస్ ఏ యు పి ఎస్ గొర్రెపల్లి, సౌజన్య ఎస్ ఏ గణితం జెడ్ పి హెచ్ ఎస్మల్లాపూర్, సౌజన్య ఎస్ జి టీ, ఎంపీపీస్ నడికూడ, శ్యామల ఎస్ జి టీ, ఎంపీపీస్ శ్రీరాంపూర్.ఆడిట్ కన్వీనర్: ఎస్. రాజు ఎస్ జి టీ, ఎంపీపీస్ నడికుడ,ఒ వివో టి టి కన్వీనర్: జగన్ మోహన్ ఎస్ జి టీ, ఎంపీపీస్ ముత్యంపేట ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్: వి. శ్రీనివాస్ పిఎస్ హెచ్ఎం మొగిలిపేట ఎన్నికయ్యారు. మహిళా కన్వీనర్: ఎస్. ప్రవళిక , ఎస్ జి టీ, ఎంపీపీస్ మల్లాపూర్. కో కన్వీనర్: దివ్య, ఎస్ జి టీ, ఎంపీపీస్ గోసాయిపల్లె. ఎన్నికల అధికారిగా వేముల శ్రీనివాస్ ,పరిశీలకులుగ శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

## నాణ్యత విషయంలో రాజీ పడేది లేదు

.కొయ్యు కాలును కాల్చ వద్దని తద్వారా భూమిలో ఉన్న సారవంతం కోల్పోతా మని తెలిపారు. నియోజకవర్గంలోని కాల్వల్లో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసేందుకు ఉపాధి హామీ పథకం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. గతంలో తాను సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చినప్పుడు ప్రజల కోరిక మేరకు బీటీ రోడ్డుల నిర్మాణానికి హామీ ఇచ్చానని ఆ హామీ నెరవేర్చడానికి కోట్ల రూపాయల నిధులతో మీ ముందుకు వచ్చానని తెలిపారు. అలాగే రోడ్లపై కేజీ వీల్స్ నడపకుండా చూడాలని రైతులను కోరారు. రోడ్డు నిర్మాణానికి ఇరు ప్రక్కల ఉన్న రైతులు 33 ఫిట్ల రోడ్డు నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు ఎంపీపీ లు మార్కెట్ చెర్మన్, సింగల్ విండో చెర్మన్ లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఒట్టేద్దు పోకడలాలకు నిదర్శనం

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు చురకలు వేసిన మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు

## స్థాయి గుర్తుకు చేసుకొని మాట్లాడాలి అని చెప్పిన బిఆర్ ఎస్ నాయకులు

**కథలాపూర్, డిసెంబర్ 27 (జనంసాక్షి)**

జగిత్యాల జిల్లా కథలా పూర్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ నోట్ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన మాటలను వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మడ లక్ష్మీనరసింహారావు మాటల్ని స్థానిక వేములవాడ నియోజకవర్గం ప్రజలకు వివరించగా దానిని స్థానిక శాసనసభ్యులు గౌరవ అది శ్రీనివాస్ విమర్శించడంతో వారి మాటలను ఆసరాగా చేసుకుని స్థానిక కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల శాఖ అధ్యక్షులు వారి స్థాయినీ మించి మాట్లాడడం మంచిది కాదు అని వారి స్థాయి నీ బట్టి వారు మాట్లాడితేబాగుంటదని కథలాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు చురకలు వేయడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా



ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు అందించకుండా ప్రజలని మభ్యపెడుతూ రెండు సంవత్సరాలు గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం – కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు ప్రజా ప్రభుత్వం పథకాలు అందించకుండా స్థాయిని మరచి మాట్లాడం మంచిది కాదు అలాగే రైతులకు సమయానికి ఇంకా యూరియా అందుబాటులో లేక పోవడం, రైతు బంధు రైతులకు వేయకపోవడం ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం కంగ్రెస్ పార్టీ ఒట్టేద్దు పోకడలాలకు నిదర్శనం అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ వాళ్ళకు చురకలు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కథలా పూర్ మండల మాజీ ఎంపీటీసీ మామిడి పెళ్లి రవి, సిరికొండ మాజీ ఎంపీటీసీ దోప్పాల హైమావతి జలందర్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తిట్ల శంకర్, మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు నల్ల గంగాధర్,ముంజ దశ గౌడ్,ముస్కరి కిరణ్,తీరు జానీ, ఊడుగుల ఓంకార్ తదితరులు ఉన్నారు.



## మంథని తాసిల్దార్ ను కలిసిన చిన్నఓదాల సర్పంచ్

**మంథని, (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా మంథని తాసిల్దార్ ఆరిఫ్ ఉద్దీన్ ను శనివారం చిన్నఓదాల నూతన సర్పంచ్ నాగుల శారద రాజయ్య దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

# లక్ష్మీపూర్‌లో యువకుడు దారుణ హత్య



**పెద్దపల్లి,డిసెంబర్ 27(జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా తురకల మద్దికుంట గ్రామానికి చెందిన బుర్ర మహేష్ (35) అనే యువకుడుని జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి హత్యకు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే మృతుడు హైదరాబాదులో భార్యతో ఉంటూ ఓ కంపెనీలో మెడికల్ రిప్రజెంటివ్ గా ఉద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగం చేస్తున్న క్రమంలో లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఓ పెళ్లి గాని యువతీతో పరిచయం కాగా అది కాస్త ప్రేమగా మారి కొంతకాలం సెల్ లో చాటింగ్ చేశాడు. ఈ మధ్యలో ఆ యువతికి కుటుంబ సభ్యులు వివాహం చేయాలని నిశ్చయించుకోగా ఆ అమ్మాయి కాస్త దూరం పెట్టడంతో బ్లాక్ మెయిల్ చేస్తూ మానసికంగా వేధించడంతో యువతి కుటుంబానికి తెలపగా పథకం ప్రకారం కుటుంబ సభ్యులు పిలిపించి మృతుడిపై దాడి చేయగా తీవ్ర గాయాలతో పడి ఉండగా స్థానికులు ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందాడు. మృతుని తండ్రి బుర్ర శంకరయ్య ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.నిందితులను గుర్తించి త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

## ఇరుకు కల్వర్టులపై శ్రద్ధ పెట్టాలి..!

### ○ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, (జనంసాక్షి) :**



ఇరుకు కల్వర్టులో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పాలకులు కల్వర్టులపై శ్రద్ధ చూపని దుస్థితి నెలకొందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. శనివారం మంథని మండలం అడవిసోమన్‌పల్లి శివారులోని ఇరుకు కల్వర్టును పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. అడవిసోమన్‌పల్లి సమీపంలోని ఇరుకైక ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు నిదర్శనమన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో తాము డీఎంఎఫ్టీ నిధులో మంథని కాటారం ప్రధాన రహదారి విస్తరణ, పది మీటర్ల వెడల్పుతో కల్వర్టుల నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. కానీ ప్రస్తుతం ఏడు మీటర్ల వెడల్పుతో ఉన్న కల్వర్టులను విస్తరణ చేయాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రహదారి విస్తరణతో వాహనదారులు వేగంగా వస్తున్నారని, కల్వర్టుల సమీపంలోకి రాగానే అవి ఇరుకుగా ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా ప్రతినిధులు సైతం ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని, అది మీడియా బాధ్యత అని అన్నారు.

## ఈ-డాక్ 'ఇగ్నైట్' గ్రాండ్ ఫైనల్‌లో

# ప్రగతి విద్యార్థుల ప్రతిభ జయభేరి

**రాయికల్ డిసెంబర్ 27 (జనంసాక్షి)**

రాయికల్ పట్టణ కేంద్రానికి చెందిన ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ-డాక్ ఇగ్నైట్ బుక్ సిరీస్ ఆధ్వర్యంలో హైదరాబాదులో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 75 పాఠశాలల విద్యార్థులచే నిర్వహించిన విద్యార్థుల ప్రతిభా పాటవాల గ్రాండ్ ఫైనల్ కార్యక్రమంలో అద్భుత ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విద్య,మరియు సృజనాత్మక విభాగాల్లో విద్యార్థులు తమ నైపుణ్యాలను చాటుతూ ఉత్తమ ప్రదర్శనలతో ప్రత్యేక గుర్తింపు సాధించారు. చిన్న వయసులోనే ఆత్మవిశ్వాసం, విజ్ఞానం, సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచిన ఈ ప్రదర్శనలు ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల ప్రశంసలు పొందాయి. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ-డాక్ ఇగ్నైట్ వేదికను రూపొందించిందని ఈ డాక్ వైస్ ప్రెసిడెంట్ శైలజ, నిర్వాహకులు కృపాకర్,



అభిషాన్, అనామిక తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, "విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, దానికి సరైన వేదిక కల్పిస్తే వారు అసాధారణ విజయాలు సాధిస్తారు. ఈ-డాక్ ఇగ్నైట్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకతను మరింత పెంపొందిస్తాయి. మా పాఠశాల విద్యార్థులు అన్నమనేని శాన్విత, పాలడుగు వీక్ష, పెద్దోళ్ళ బోధన, బాణావత్ విహా శ్రీ, గోసికొండ విశ్వజ రాష్ట్రస్థాయి వేదికపై ప్రతిభ చూపడం గర్వకారణం" అని అన్నారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రగతి పాఠశాల విద్యార్థుల విజయంతో రాయికల్‌కు గర్వకారణమయ్యిందని స్థానికులు అభినందనలు తెలిపారు.

## లోతు చెరువు నుండి

## ఎగువ మానేరు నీటిని విడుదల చేసిన సర్పంచులు

**ముస్తాబాద్ డిసెంబర్ 27 (జనంసాక్షి)**



ముస్తాబాద్ మండలం లోని ఎగువ మానేరులో భాగమైన లోతు చెరువు నుండి మండలంలోని వివిధ గ్రామాలకు ఎగువ మానేరు నీటిని శనివారం రోజున నామాపూర్ సర్పంచ్ మాదాసు అనిల్, రామ్ రెడ్డిపల్లె సర్పంచ్ లక్ష్మీ వెంకట్రావు లు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో నామాపూర్ గ్రామ ఉపసర్పంచ్ తాడెపు కొమురయ్య, నీటిపారుదలశాఖ డి ఈ రవికుమార్, ఏఈలు, లస్కర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డి 83 కెనాల్ లో పడి వ్యక్తి మృతి

**పెద్దపల్లి,డిసెంబర్ 27(జనంసాక్షి) :**



పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన కీర్తి సందీప్ (32) శుక్రవారం ప్రమాదవశాత్తు తురకల మద్దికుంట నుండి గొల్లపల్లె వెళ్ళే రహదారిలోని డి 83 కెనాల్ సంబంధించిన బ్రిడ్జి వద్ద మృతి చెంది ఉండగా మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులు పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ బి మల్లేశంకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## కమాన్ పూర్ సర్పంచ్ కు సన్మానం

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ నూతన సర్పంచ్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన రంగు సత్యనారాయణ గౌడ్ ను శనివారం కమాన్ పూర్ మండల టైల్స్ అండ్ మార్బుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులతోపాటు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మురికి కాలువలను వినియోగంలోకి తీసుకువస్తాం..!

### కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్‌లో మట్టితో నిండిపోయిన మురికి కాలువను, 2వ వార్డ్ పరిధిలో గర్రెపల్లి రవి ఇంటి వద్ద డ్రైనేజీ ని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ శనివారం ఉదయం పరిశీలి ంచారు. కాలువలో పేరుకుపోయిన మట్టివల్ల నీటి ప్రవాహం అడ్డంకి పడటంతో స్థానిక నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొం టున్న పరిస్థితిని ఆయన ప్రత్యక్షంగా గమనించారు. ఈ సమస్య ను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, మురికి కాలువలోని మట్టిని తొలగించి శుభ్రత పనులు చేపట్టి, వాటిని వినియోగంలోకి తీసుకువస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## ఆవునూర్ గ్రామ సర్పంచ్ రవిని సన్మానించిన రజక సంఘం సభ్యులు



**ముస్తాబాద్ డిసెంబర్ 27 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన నక్క దాసరి రవి ని పోతుగల్ రజక సంఘం సభ్యులు శనివారం రోజున శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోతుగల్ రజక సంఘం పెద్దమనిషి మాచర్ల కిషన్, మాచర్ల దేవయ్య, రజక సంఘం అఖిలభారత జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కరాజు పరశురాములు, రాజక్కపేట ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బట్టుపల్లి వైపు పులి సంచరిస్తున్న ఆనవాళ్లు..!

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న అటవీశాఖ అధికారులు

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంతం పరిధిలోని ఎల్ మడుగు గోదారి దాటి మంథని మండలం ఆరెంద అటవీ ప్రాంతంలో శుక్రవారం పెద్దపులి సంచరించినట్లు ఫారెస్ట్ అధికారులు పాదముద్రలు గుర్తించగా.. శనివారం ఆరెంద క్రాస్ నుంచి బట్టుపల్లి వైపు వెళ్లినట్లు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. పెద్దపల్లి జిల్లా ఫారెస్ట్ అధికారి శివయ్య ఆదేశాల మేరకు బట్టుపల్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో ఎవరు ఒంటరిగా బయటకు వెళ్లవద్దని, అత్యవసరమైతే గుంపులుగా వెళ్లాలని సెక్షన్ ఆఫీసర్ హైమద్ ఉల్లా సూచించారు. పులి అనవాళ్లు కనబడితే తమకు సమాచారం అందించాలని గ్రామ సర్పంచ్ బోగొండ స్వప్న రవికుమార్ తో పాటు గ్రామ ప్రజలకు సూచించారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**జనంసాక్షి,గంగాధర :**
మండలంలోని ఆచంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఆరె తేజశ్రీ రాజశేఖర్, చిన్నచంపల్లి సర్పంచ్ గుడి రజిని ప్రవీణ్ రెడ్డి,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఎమ్మెల్యే నివాసంలో సర్పంచులకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు,ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు.



## బట్టుపల్లి వైపు పులి సంచరిస్తున్న ఆనవాళ్లు..!

○ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న అటవీశాఖ అధికారులు

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంతం పరిధిలోని ఎల్ మడుగు గోదారి దాటి మంథని మండలం ఆరెంద అటవీ ప్రాంతంలో శుక్రవారం పెద్దపులి సంచరించినట్లు ఫారెస్ట్ అధికారులు పాదముద్రలు గుర్తించగా.. శనివారం ఆరెంద క్రాస్ నుంచి బట్టుపల్లి వైపు వెళ్లినట్లు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. పెద్దపల్లి జిల్లా ఫారెస్ట్ అధికారి శివయ్య ఆదేశాల మేరకు బట్టుపల్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో ఎవరు ఒంటరిగా బయటకు వెళ్లవద్దని, అత్యవసరమైతే గుంపులుగా వెళ్లాలని సెక్షన్ ఆఫీసర్ హైమద్ ఉల్లా సూచించారు. పులి అనవాళ్లు కనబడితే తమకు సమాచారం అందించాలని గ్రామ సర్పంచ్ బోగొండ స్వప్న రవికుమార్ తో పాటు గ్రామ ప్రజలకు సూచించారు.

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కొత్తపేట, మల్కాపూర్ సర్పంచులు



**బోయినిపల్లి డిసెంబర్ 27 జనం సాక్షి**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం కొత్తపేట గ్రామ సర్పంచ్ ఇల్లందుల రాజేశం బిఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు మల్కాపూర్ గ్రామ సర్పంచ్ మద్దపల్లి తులసి గంగయ్య, మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలు, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. గ్రామ స్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా చేరిన సర్పంచులను ఘనంగా స్వాగతించారు

# వార్డ్ మెంబర్‌కు సన్మానం



**రాయికల్ డిసెంబర్ 27(జనం సాక్షి):**
అల్లీపూర్ గ్రామపంచాయతీ 14 వ వార్డ్ మెంబర్ గా యూనానిమస్ అయి మూడవ సారి అల్లీపూర్ వార్డ్ మెంబర్ గా ఎన్నికయిన సుతారి రోజ రాయికల్ మండలం ఎస్సై సుధీర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు, అనంతరం సుతారి రోజా కి మూడవ సారి వార్డ్ మెంబర్ గా ఎన్నికయిన సందర్భంగా ఎస్సై శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎం. ఏ మొఖిద్ మాజీ ఉపసర్పంచ్ సాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పెరుక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా తిరుపతి...



**ముత్తారం డిసెంబర్ 27 (జనంసాక్షి)**
పెరిక కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా ముత్తారం మండలం ఖమ్మంపల్లి అధ్యక్షుడిగా చెందిన మాజీ ఎంపీటీసీ అల్లం తిరుపతి ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం పెరిక సంఘం ఆధ్వర్యంలో తిరుపతి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ జిల్లా కుల సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ వర్మ, అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య, ప్రధానకార్యదర్శి కర్రె సురేందర్ తోపాటు, తదితరులు పాల్గొన్నారు.

## కొండూరు రవీందర్ రావు ను శాలువాతో సత్కరించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి



**ముస్తాబాద్ డిసెంబర్ 27 (జనంసాక్షి):** కరీంనగర్ డి సి సి బి చైర్మన్‌గా విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి. 20 ఏళ్లుగా రైతులు, ఖాతాదారులకు విశేష సేవలందిస్తూ సహకార బ్యాంకులను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన . కొండూరు రవీందర్ రావు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. కరీంనగర్ పద్మనాయక ఫంక్షన్ హాల్ లోఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పాల్గొని కొండూరు రవీందర్ రావు గారిని శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపిన ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో రెండు సొసైటీ సంఘాలను పోటాపోటీ నడిపించిన ఘనత కొండూరి రవీందర్ రావు దే రైతులకు ఎలాంటి సమస్య లేకుండా సేవలు అందించి ఇప్పటికీ కొండలు రవీందర్ రావు ముస్తాబాద్ మండల రైతుల గుండెల్లో నిలిచిపోయిన రవీందర్ రావు అని అన్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహంకాళి బోనాల పండుగ..



**గంభీరావుపేట డిసెంబర్ 27 (జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో మహంకాళి అమ్మవారి బోనాల పండుగ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజు ఘనంగా నిర్వహించారు డప్పు చప్పులతో ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి బోనాలు నైవేద్యాలు సమర్పించారు ప్రత్యేక పూజలు చేశారు పాడి పంటలు చల్లగా ఉండాలని కోరుతూ మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి కార్యవర్గ సభ్యులు రెడ్డి సంఘ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ



**పెద్దపల్లి,డిసెంబర్ 27(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో శనివారం పెద్దపల్లి నియోజకవర్గనికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 245 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు 1,07,57,750/- (ఒక కోటి ఏడు లక్షల యాభై ఏడూ వేల ఏడువందల యాభై రూపాయలు) విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పేద ప్రజల వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఊరట కలుగు తుందని అన్నారు. పేదల కోసం కడుపు నిండా భోజనం చెయ్యాలనే సదుద్దేశంతో స్వర్గీయ ఎన్టీఆర్ 2 రూపాయలకే రేషన్ బియ్యం పంపిణీ పథకం ప్రవేశపెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ధనికులతో సమానంగా పేదలు సన్న బియ్యంతో భోజనం చెయ్యాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. అలాగే తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని అన్నారు.
రాష్ట్రంలోనే తొలి సారి ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో కొన్ని బెడ్ షీట్ లను వినియోగించడం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ విధానం వల్ల ప్రతిరోజు శుభ్రమైన బెడ్ షీట్లను గుర్తించవచ్చున్నారు. అదేవిధంగా

- ❍ పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో 24 గంటల అధునాతన వైద్య సేవలు
- ❍ ప్రభుత్వ దవాఖాన 50 పడకల నుండి 100 పడకలకు పెంపు
- ❍ పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు..

జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతోందని చెప్పారు. గత నెలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే సేవల విషయంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన వైద్య సేవలు చేయడం జరుగుతుంది. నవజాతి శిశు కేంద్రం ద్వారా పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకునే వారికి అన్ని రకాల సౌకర్యాలను తమ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశామని ప్రజలందరూ స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# కొండురి రవీందర్రావు సేవలు అమోఘం

- ❍ సహకార సంఘాలను బలోపేతం చేసిన గొప్ప వ్యక్తి
- ❍ రవీందర్రావును సన్మానించిన సహకార సంఘాల సీఈవోలు

**సుల్తానాబాద్,డిసెంబర్ 27(జనంసాక్షి)**
సహకార సంఘాలను బలోపేతం చేయడంలో కొండురి రవీందర్రావు చేసిన సేవలు అమోఘమని, సహకార సంఘాల సీఈవోలు రమేష్, సంతోష్ ,సతీష్ , దేవేందర్, నబి యుద్దీన్లు అన్నారు. శనివారం సహకార సంఘాల మాజీ జిల్లా అధ్యక్షులు రవీందర్రావు సన్మాన కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మెమొంటో అందజేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ సహకార సంఘ సీఈవో బూరుగు సంతోష్, సుద్దాల సహకార సంఘ సీఈవో సతీష్, చిన్నకల్వల సహకార సంఘ సీఈవో రమేష్, కనుకుల సహకార సంఘ సీఈవో దేవేందర్, గర్రెపల్లి సహకార సంఘ సీఈవో నబీయోద్దీన్ మాట్లాడుతూ రవీందర్రావు సహకార సంఘాల బలోపేతానికి ఎంతో కృషి చేశారని, వారి సేవలు ఎప్పటికీ మరువ నేను అని కొనియాడారు. సహకార సంఘాల బలోపేతం కోసం రవీందర్రావు చేసిన కృషి గొప్పదన్నారు. రవీందర్రావు రానున్న రోజులలో మరెన్నో రాజకీయ రంగంలో పదవులు పొందాలని కోరారు. రైతు నేతగా రవీందర్రావు గుర్తింపు పొందారని తెలిపారు. రవీందర్రావును ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహకార సంఘాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అవునూరి సతీష్ కు ఘన సన్మానం

**సుల్తానాబాద్, డిసెంబర్ 7(జనంసాక్షి) :**
మండలంలోని రామనుపల్లి గ్రామ వార్డు మెంబర్గా భారీ మెజార్టీతో విజయం సాధించిన డి.ఎస్.పి సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఆవునూరి సతీష్ ను శనివారం మాదిగ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ,సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ మాట్లాడుతూ ఆవు నూరి సతీష్ గెలుపు ధర్మసమాజ్ పార్టీకి నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

**ఆపదలో ఉన్న వారికి చేయూతగా ఉంటా సర్పంచ్ రెండ్ల శారద-కుమారస్వామి..**



**రామగిరి, జనంసాక్షి :** కల్వచర్ల గ్రామానికి చెందిన మెడగొని శ్రీనివాస్ గత ఐదు నెలల క్రితం ప్రమాదానికి గురి కావడం జరిగింది వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా తోడుంటానని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి చెప్పడం జరిగింది.వారి ఆధ్వర్యంలో సైండ్ల నారాయణ మరియు వారి కుమారుల సహకారంతో నిత్యవసర సరుకులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేండ్ల అశోక్, కూడిది వేణు, రోడ్డ విజయ్, జాపతి శేఖర్,సైండ్ల సత్యనారాయణ, రాపెల్లి రామ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు

- ❍ ప్రభుత్వ దవాఖానలో క్లిష్టమైన అర్థోస్కోపిక్ వైద్యం ❍ వైద్యులకు నా అభినందనలు..
- ❍ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు

**పెద్దపల్లి,డిసెంబర్ 27(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామానికి చెందిన 51 సంవత్సరాల వ్యక్తి గత కొంతకాలంగా తీవ్రమైన భుజం నొప్పితో బాధపడడంతో ఆ వ్యక్తికి పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కి సూచించగా ఎమ్మెల్యే సూచనల మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ క్లిష్టతరమైన ఈ సర్జరీని ఆర్థోస్కోపిక్ సర్జన్ ద్వారా అధునాతన పద్ధతిలో సర్జరీ చేపించడం జరిగింది. ఈ సర్జరీ చేపించడానికి ప్రైవేటు ఆసుపత్రిలో దాదాపు రెండు లక్షల వరకు ఖర్చు అవుతుంద మరియు ఈ సర్జరీని పెద్దపల్లి జిల్లాలోనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మొట్టమొదటిసారిగా చేయడం జరిగింది. ఈ సర్జరీలో పాల్గొన్న వైద్యులు డాక్టర్ శశికాంత్, ఆర్థోస్కోపిక్ సర్జన్, డాక్టర్ వినయ్ మరియు డాక్టర్ భవానికు పెద్దపల్లి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. అదేవిధంగా పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన 26 సంవత్సరాల నిండు గర్భిణి మహిళ కవల పిల్లలతో పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రికి పురుటి నొప్పులతో రావడంతో ఆ మహిళకు ఆసుపత్రిలో అన్ని రకాల పరిక్షలు చేపించడం జరిగింది. ఈమెకు రక్త పరీక్షలో రక్తకణాలు 50 వేలుగా ఉన్నట్టుగా నిర్ధారించడం జరిగింది. అలాగే సదరు మహిళకు హై బి పి కూడా ఉండడము మూలంగా చేయబోయే



ఆపరేషన్ క్లిష్టంగా వుంటుంది అని డాక్టర్లు తెలియజేయగా ఈ క్రమములో కొత్తపల్లి సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ వెంటనే ఆ మహిళ ఆరోగ్య పరిస్థితిని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావుకి తెలియజేయడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విజయరమణ రావు ఆ గర్భిణీ మహిళకు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలోనే ఆపరేషన్ చేయాలనీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్ కి చెప్పడం జరిగింది. వెంటనే స్పందిచిన సూపరింటెండెంట్ ఆ గర్భిణి మహిళకు అత్యవసంగా శస్త్రచికిత్స చేపించడం జరిగింది. ఆపరేషన్ చేసిన వైద్య బృందం డాక్టర్ మిరాజ్ ఫాతిమా మరియు డాక్టర్ భవాని. పుట్టిన కవల పిల్లలను (ఎస్ ఎన్ సి యు) లో అడ్మిట్ చేయడం జరిగింది. తల్లిని ఐ సి యు లో వుంచి చికిత్స అందిస్తున్నారు. అదేవిదంగా రక్తకణాలు కూడా ఎక్కించి వారిని ప్రాణాపాయం నుండి తప్పించడం జరిగింది. ఈ రెండు సర్జరీలు చేసిన వైద్య బృందాలను మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ ని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అభినందించడం జరిగింది. అదేవిధంగా ఇలాంటి ఎన్నో రకాల క్లిష్టతరమైన ఆపరేషన్లు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్నందున పెద్దపల్లి జిల్లా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని సేవలను ఉపయోగించుకోగలరని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు.

# కస్తూర్బా బాలికల పాఠశాలకు అన్ని వసతులు కల్పిస్తా!

- వారం రోజులలో విద్యార్థినులకు నీటి సౌకర్యం కల్పించేందుకు కృషి!
- మరో 20 లక్షల అదనపు భవనాన్ని నిర్మాణం చేస్తాం!
- లక్షలతో నూతనంగా నిర్మాణం చేసిన అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్,డిసెంబర్ 27(జనంసాక్షి) :**
తల్లితండ్రుల తర్వాత విద్యార్థులను తీర్చిదిద్దేది గురువులేనని, విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది మంచి ప్రయోజకులను చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం మండలంలోని ఐతురాజు పల్లి కస్తూర్బా బాలికల పాఠశాలలో 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మాణం చేసిన అదనపు తరగతి గదులను , టాయిలెట్లను,పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే విజయరమణారావుకు గ్రామ సర్పంచ్ పోచంపల్లి చిన్నయ్య, పాఠశాల ఇంచార్జ్ స్వప్న ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ నేడు విద్యార్థులు మత్తుకు బానిసై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మత్తు నుండి వారికి స్వస్తి పలికేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి మత్తు పదార్థాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారన్నారు. పాఠశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థులను చైతన్యవంతులను చేయాలని సూచించారు. నేను గతంలో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షలతో అదనపు తరగతి గదులను నిర్మాణం చేయించానని, మరో 20 లక్షలు వెచ్చించి విద్యార్థుల సౌకర్యార్థం తరగతి గదులను నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్,స్వప్న మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాల బాలికలకు నీటి సౌకర్యం లేక చాలా దుర్భరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రక్కనే ఉన్నటువంటి కుంట నుండి పాఠశాలకు నీటి వసతి కల్పించాలని ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి కాంట్రాక్టర్ విజయేందర్ రెడ్డి కి వారం రోజులలో నీటి సరఫరాకు తగు చర్యలు చేపట్టాలని, బావి తవడమా లేక బోరు ద్వారా పైప్ లైన్ వేసి నీటి సౌకర్యం కల్పించడమా ఆలోచించి క్షేత్రస్థాయిలో నీటి వసతి కల్పించుటకు





ఎంపీడీవో దివ్య దర్శన్ రావు సహకారం తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా కస్తూర్బా పాఠశాలలో నేడున్న విద్యార్థినిల కంటే సంవత్సరం ఇంకా అదనంగా 50 మంది విద్యార్థినులను పెంచాలని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వప్నకు సూచించారు. విద్యార్థినుల మంచి క్రమశిక్షణతో,భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాభ్యాసం చేయాలని, కస్తూర్బా పాఠశాలను అన్ని రంగాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేసి జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు స్పష్టం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి ప్రభుత్వ పాఠశాలలను, కార్పొరేట్ స్థాయి పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి అన్ని వసతులు కల్పిస్తున్నారని, విద్యార్థిని విద్యార్థులను చదువుతోపాటు క్రమశిక్షణ తో అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చిత్తశుద్ధితో ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వప్న మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అడగకుండానే అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో కస్తూర్బా పాఠశాల విద్యార్థినిలు మంచి క్రమశిక్షణతో ఫలితాలు సాధించే విధంగా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే విజయరమణారావుకు స్పెషల్ ఆఫీసర్ స్వప్న పలు సమస్యలపై నేతపత్రం అందజేశారు. హాజరైన ముఖ్య అతిథులను కాంట్రాక్టర్ విజేందర్ రెడ్డి ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భూపతిపూర్ సర్పంచ్ పోచంపల్లి చిన్నయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు,ఉప సర్పంచ్ కవ్వంపల్లి కార్తీక్, సర్పంచులు వీరగోని రమేష్ గౌడ్, నామని రాజిరెడ్డి,





జూపల్లి తిరుమలరావు, శ్రీరంగారావు, సాంబయ్య పల్లి సర్పంచ్, గుడికందుల భాగ్యలక్ష్మి సంపత్ రెడ్డి, కస్తూర్బా పాఠశాల జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ జి కవిత, కాంగ్రెస్ నేతలు కల్లేపల్లి జానీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, కొమురవెల్లి చక్రధర్, కాంట్రాక్టర్ విజయేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ,సచిన్ వార్డు సభ్యులు కనకం శంకర్ తో పాటు కస్తూర్బా పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

# అక్రమ కూల్చివేతల సాక్షిగా అఖిలపక్ష జేఏసీ మౌన ప్రదర్శన ..

- మొద్దునిద్రలో పాలకులు..అధికారులు.. ◆ 7 రోజులుగా నడిచౌరస్తాలో నిరసన దీక్ష..
- రామగుండం మాజీ శాసనసభ్యులుకోరుకంటి చందర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అక్రమ కుల్చవేతల సాక్షిగాగా శనివారం అఖిల పక్ష జే.ఎ.సి.ఆధ్వర్యంలో మౌనప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ప్రధాన చౌరస్త నుండి లక్ష్మినగర్, కళ్యాన్‌నగర్‌లో జే.ఎ.సి నాయకులు ప్లకార్డులతో మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామగుండం మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో రాక్షసపాలన సాగుతుందని, గోదావరిఖని ప్రధాన చౌరస్తలో గత వారం రోజులుగా సిరిశెట్టి మల్లేష్ దంపతులకు నిరసన దీక్ష చేస్తుంటే పాలకులు గాని అధికారులు వారికి న్యాయం చేయకుండా మొద్దునిద్రలో ఉన్నారన్నారు. చిరు వ్యాపారుల దుకాణాలు కూల్చి వారి జీవితాలను కాంగ్రెస్ పాలకులు రోడ్డున పడేశారన్నారు. గత 7 రోజులుగా మల్లేష్ న్యాయం చేయాలని ఇక్కడి రాజకీయ కార్మిక కుల సంఘాలు అఖిల పక్ష జే.ఎ.సీగా ఎర్పాడి ఆందోళన చేస్తుంటే స్థానిక మున్సిపల్ అధికారులు గాని ఎమ్మెల్యే గాని స్పందించకపోవడం ఎంటనీ ప్రశ్నించారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్



బాధ్యత తీసుకుని మల్లేష్ షాపు నిర్మాణం చేయుంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష జే.ఎ.సి మూల విజయరెడ్డి, కౌశిక హరి, గోపు అయిలయ్య యాదవ్, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, తోట వేణు, బుర్రి వెంకటేష్, జే.వి.రాజు, కృష్ణ కందుల సంధ్యారాణి, కొండపర్తి సంజీవ్, కోమళ్ల మహేష్, పిడుగు కృష్ణ, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణీ, గాధం విజయ, జనగామ కవిత సరోజిని, బాదె అంజలి,నారాయణదాసు మారుతి, బోడ్డుపల్లి శ్రీనివాస్, జిట్టవేన ప్రశాంత్‌కుమార్,నూతి తిరుపతి,మేతుకు దేవరాజ్,శంకర్ గౌడ్, వీరాలాల్, కోడి రామకృష్ణ, శ్యాం, ఇరుగురాళ్ల శ్రావన్, గోపాల కృష్ణ, ఆర్శనపల్లి శ్రీనివాస్, గుంపుల లక్ష్మి, గుర్రం లక్ష్మి, కనకలక్ష్మీ, సూజాత,తదితరులు పాల్గొన్నారు.

# అన్నయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్

## రాయలింగు గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మక్కాన్

**సుల్తానాబాద్,డిసెంమర్ 27(జనంసాక్షి) :**
సీనియర్ కాంగ్రెస్ నేత జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించడంతో శనివారం రామగుండం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నయ్య గౌడ్ నివాసంలో అంతటి రాయలింగు గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అన్నయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ అంతటి రాయలింగ్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ వాదిగా 11 సంవత్సరాలు సుల్తానాబాద్ ఉప సర్పంచ్ గా,వార్డ్ మెంబర్ గా ప్రజాసేవ చేశారని కొనియాడారు. అంతటి రాయలింగు గౌడ్ ఆశయ సాధనలో భాగంగా నేడు అంతటి అన్నయ్య గౌడ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎదిగి కాంగ్రెస్ పార్టీలో ప్రజల పక్షాన సేవ చేయడం గర్వకారణమన్నారు. అంతటి రాయలింగ్ గౌడ్ సుల్తానాబాద్ పట్టణంలో కాంగ్రెస్ వాదిగా చెరుగని ముద్ర వేసుకున్నారని, ఆయన ఆశ సాధన లో ప్రతి ఒక్కరు,భాగస్వామ్యం కావాలని , కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పిలుపునిచ్చారు. అంతటి అన్నయ్య గౌడ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, చొప్పరి రాజయ్య తోపాటు అన్నయ్య గౌడ్ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.





# రజకులు రాజకీయంగా ముందుకు వెళ్లాలి..

◆ ఇటీవల ఎన్నికల్లో గెలిచిన వార్డు సభ్యులకు సన్మానంలో ◆ రజక సంఘం పెద్దపల్లి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగెల్లి సాంబయ్య



**రామగిరి, జనంసాక్షి :** రాజకీయంగా రజకులు చైతన్యవంతులై ముందుకు వెళ్లాలని పెద్దపల్లి జిల్లా రజక సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగెల్లి సాంబయ్య అన్నారు. శనివారం ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో రజక సంఘం నాయకులు వార్డు సభ్యులుగా గెలిచిన వారికి రామగిరి మండల రజక సంఘం అధ్యక్షులు ధర్మూల రాజయ్య ఆధ్వర్యంలో రామగిరి మండల కేంద్రంలోని ఏఐటీయూసీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ, ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ సిస్టం ద్వారా ఈరోజు మా రజక కుల బాంధవులైనటువంటి మాదాసి శ్రీనివాస్, బేగంపేట వార్డ్ మెంబర్గా, అదే విధంగా పున్నం మనితేజ రత్నాపూర్ వార్డ్ మెంబర్గా, అదే విధంగా నాగేపల్లి వార్డ్ మెంబర్గా మైలారం అనిల్, అలాగే రాజబాబు అనే మిత్రుడు ముత్తారం మండలం పోతారం గ్రామానికి మెంబర్గా, గెలవడం పట్ల రజక కుల బంధువులందరికీ సంతోషమని, ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయా గ్రామాల వార్డులలో రజకులను గుర్తించి వార్డ్ మెంబర్లుగా ఎన్నుకున్నందుకు ఆ గ్రామాల ప్రజలకు రామగిరి మండల రజక సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. అదేవిధంగా ముఖ్యంగా వార్డ్ మెంబర్లు గా ఎన్నికైన మా రజక కుల బాంధవులు వచ్చే ఐదు సంవత్సరాలలో గ్రామాలకు మంచి పనులు చేస్తూ, పేరు ప్రఖ్యాతులు గడించి మరింత ఉన్నతంగా ఎదిగి రాజకీయాలలో సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జడ్పిటిసిలుగా, ప్రజల మన్ననలు పొంది ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. అనంతరం వార్డు సభ్యులను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు పున్నం సమ్మయ్య, రామగిరి మండల సలహాదారు కొలిపాక ఐలయ్య, సిఎన్సి ఉపాధ్యక్షులు చెలికట్ల మల్లేష్, రత్నాపూర్ గ్రామ రజక అధ్యక్షులు ధర్మూల సంజీవ్ కుమార్, నాయకులు ధర్మూల శంకర్, నల్లూరి లింగయ్య, ఏదుల సదయ్య, దురిశెట్టి రవీందర్, ధర్మూల చిన్న భూమయ్య, ముస్కె రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ పొందనున్న జి.ఎం దంపతులకు ఆత్మీయసన్మానం..

**రామగిరి, జనంసాక్షి :** శనివారం ఓ.సి.పి-1 ఉపరితల గని ఆవరణ ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకర రావు లను ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాంటింగ్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, అన్ని విభాగాల ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ ఓసిపి-1 ఉపరితల గని సింగరేణి లోనే మొట్ట మొదటి ఉపరితల గని అని, ఉద్యోగులందరూ మంచి క్రమ శిక్షణ, మంచి నైపుణ్యం కలిగిన వారని, అందరు కలిసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని, సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని అన్నారు. నాకు సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు దుగ్యాల తిరుపతి రావు, గడ్డం తిరుపతి, అధికారుల సంఘం ప్రతినిధి బి. మోహన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఉదయ్ భాస్కర్, ఇంచార్జ్ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేరుకుపోయిన సమస్యలు..

- ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీల అమలుపై..
- జనక్‌ప్రసాద్ నేతృత్వంలో విస్తృతస్థాయి సమావేశం..



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న కీలక సమస్యలు, పెండింగ్ అంశాలు, ప్రభుత్వ హామీల అమలుపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను వివరించేందుకు ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర ఐ.టి.పరిశ్రమలశాఖ మంత్రి వర్యులు శ్రీధర్‌బాబు సెక్రటేరియట్‌లో కలసి ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం శాసన సభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కన్‌సింగ్ పాల్గొన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల నుంచి సుమారు 40 మంది ఐఎన్‌టీయూసీ ముఖ్య నాయకులు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, వైస్ ప్రెసిడెంట్లు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు. అనంతరం ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి నివాసంలో కలిసి, ప్రస్తుత పరిస్థితులు, సింగరేణి కార్మికుల సమస్యలు, ప్రభుత్వ హామీలను వెంటనే అమలు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. అన్ని అంశాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని ఐఎన్‌టీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లి, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఐఎన్‌టీయూసీ నాయకులు తెలిపారు.



## ఏకలవ్య గురుకుల హాస్టల్‌లో మెడికల్ క్యాంప్

**ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 27, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామంలో గల ఏకలవ్య గురుకుల హాస్టల్‌లో శనివారం మండల వైద్యాధికారి సారియా అంజుమ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో విద్యార్థినీలకు చికిత్సలు అందించారు. 32 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. చల్లని పదార్థాలు, పానీయాలు తీసుకోకూడదని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దగ్గు, జలుబు ఉన్న విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి రేవతి, హెల్త్ అసిస్టెంట్ బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## మోడర్న్ కబడ్డీ పోటీలలో రాజన్న సిరిసిల్ల జట్టు

**వేములవాడ, డిసెంబర్ 27 (జనంసాక్షి):** ఖమ్మం జిల్లాలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి సీనియర్స్ మోడర్న్ కబడ్డీ పోటీల రెండవ రోజు హైదరాబాద్ , రాజన్న సిరిసిల్ల జట్ల మధ్య ఉత్కంఠభరితమైన మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మోడర్న్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరె తిరుపతి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్, కోశాధికారి తడకల శ్యాంసుందర్, టీం మేనేజర్ బండిపెల్లి పర్షరాములు, టీం కోచ్ సందేల నరేష్ , ఇతర క్రీడా అధికారులు పాల్గొన్నారు. ఈ పోటీలు రాష్ట్ర స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను ప్రతిబింబించేలా సజావుగా సాగాయి. కబడ్డీ అభిమానులు ఈ పోటీలను ఆసక్తిగా వీక్షించారు, క్రీడా ప్రియులకు పెద్ద ఉత్సాహాన్ని కలిగించాయి.

## అక్కపల్లి పంచాయతీ సర్పంచ్‌ను సన్మానించిన ఏజిపి



**ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 27, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపల్లి గ్రామంలో సర్పంచ్‌గా గెలుపొందిన మాదాసు ప్రవంతి - బాబులను శనివారం ఏజిపి అడ్వొకేట్ పసుల కృష్ణ తమ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏజిపి కృష్ణ మాట్లాడుతూ అక్కపల్లి గ్రామంలో జనరల్ స్థానం రాగా ఎంతోమంది హేమాహేమీలు పోటీలో ఉండగా వారందరిని ఓడించి ఆడబిడ్డ మాదాసు ప్రవంతి సర్పంచ్‌గా గెలువడం అభినందనీయమన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అధికార కాంగ్రెస్ పార్టీ కే మద్దతు ఇవ్వాలని ప్రవంతికి సూచించారు. ఈ కార్యక్రమంలో దుమాల మాజీ ఎంపిపి బాలకిషన్‌గౌడ్, మాజీ సర్పంచ్ కదిరే శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌ఎంపి వైద్యులు చెట్కూరి బాలయ్యగౌడ్, నాయకులు బండారి బాల్‌రెడ్డి, మొగుల్ల మధు యాదవ్, మానుక కుమార్ యాదవ్, దేవరాజులు పాల్గొన్నారు.